సొసైటీలో డీఏవో తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న విజయ నిర్మల

కురవి, జనవరి 4 : కురవిలోని ఆంధ్రాబ్యాంకు కర్షక సేవా సహకార సంఘాన్ని శనివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొసైటీ రికార్డులు పరిశీలించారు. ముందుగా మండలంలోని మోద్గులగూడెంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతు కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు రశీదు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. డీఏవో వెంట ఏవో నర్సింహారావు, ఏఈవో విజేందర్, సొసైటీ అధికారి నర్సింహారెడ్డి ఉన్నారు.

మిరపలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

మిరపపంటను పరిశీలిస్తున్న ఛాయారాజ్

కురవి(సీరోలు), జనవరి 4 : మిరప పంటలో సకాలంలో యాజమాన్య పద్ధతులను పాటించాలని సీరోలు మండల వ్యవసాయాధికారి ఛాయారాజ్ అన్నారు. శనివారం సీరోలు మండలంలోని మన్నెగూడెం, చిలుకోయలపాడు గ్రామాల్లో మిరపపంటలను ఆమె పరిశీలించారు. రైతులకు తగు జాగ్రత్తలు తెలియజేశారు. రెండేళ్లుగా మిరపలో నల్ల తామర పురుగులు ఆశిస్తున్నట్లు గమనించామని, దీన్ని తొలిదశలో గుర్తించి, సకాలంలో సరైన యాజమాన్యం పద్ధతులు పాటిస్తే ఉధృతిని తగ్గించవచ్చన్నారు. గట్ల మీద కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు బెవెరియా బెసియానా లేదా లెకానిసిలియం లెకాని 5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని, వేపగింజల కషాయం లేదా వేప నూనె పిచికారి ద్వారా ఉధృతిని తగ్గించుకోవచ్చని సూచించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ఇనుగుర్తి/కేసముద్రం, డిసెంబర్ 4 : విద్యార్థులు చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో దాత చిన్నాల కట్టయ్య 10వ తరగతి విద్యార్థులకు సొంత ఖర్చుతో స్టడీ మెటీరియల్స్ సమకూర్చగా ఎమ్మెల్యే మురళీనాయక్ శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో ఇనుగుర్తిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను రూ.7కోట్లతో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ తరహాలో తీర్చుదిద్దుతామన్న బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంఈవో జే రూపారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, కేసముద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రారంభించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్ల నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో క్రాంతి పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై శనివారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. రవాణా, పోలీస్, విద్యా శాఖ, పంచాయితీ రాజ్ అధికారులను సమన్వయం చేసి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

బెల్ట్ షాప్‌లను నియంత్రించాలి

తొర్రూరు, జనవరి 4 : పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాప్‌లను నియంత్రించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తొర్రూరు ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ బెల్ట్ షాపుల పేరుతో గ్రామాల్లో విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. తొర్రూరు డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, చింతా నవీన్, బాలు, రవీందర్, రాజు, వెంకన్న, శ్రీను, యాకయ్య పాల్గొన్నారు.

పూలే అవార్డు గ్రహీతకు సన్మానం

స్వప్నను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మరిపెడ, జనవరి 4 : మరిపెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బొమ్మెర స్వప్న హైదరాబాద్‌లో శుక్రవారం సావిత్రీబాయి పూలే స్టేట్ లెవెల్ మహిళా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో హెచ్ఎం అనంతరావు ఆధ్వర్యంలో ఆమెను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు దేవుల, నెహ్రూ, ప్రకాశ్, శౌరి, రమేశ్‌రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహీదా బేగం, సురేశ్, అనిత, సుధ, మంజుల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED TELECALLERS
★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మానుకోటను సుందరంగా తీర్చిదిద్దాలి

- పేద ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి
- ఎమ్మెల్సీ రవీందర్‌రావు
- ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి వివేకానంద, కుమ్రంభీం విగ్రహాల ఆవిష్కరణ

విగ్రహాల ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, మానుకోట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌తో కలిసి స్వామి వివేకనందా, కుమ్రంభీం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మానుకోట జిల్లా కేంద్రంగా ఆవిర్భవించడంతో అనేక మంది అధికారులు, ప్రజలు నివాసం ఉంటున్నారని తెలిపారు. శివారు కాలనీలకు రోడ్లు, డ్రైనేజీ వంటి కనీస వసతులు లేవని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేయాలన్నారు. ప్రధానంగా ఇక్కడ అధిక సంఖ్యలో గిరిజనులు నివాసం ఉంటున్నారని, యువత గంజాయి వంటి చెడు అలవాట్లకు లోను కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అందరికీ అందుతాయన్నారు. అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి సర్వే చేస్తున్నారని, ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎండీ ఫరీద్, బుచ్చి వెంకన్న, వార్డ్ కౌన్సిలర్లు పోతురాజు, జనార్దన్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కాగా, రోడ్డు డివైనింగ్ పనుల్లో భాగంగా తొలగించి, మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన వివేకానంద, కుమ్రంభీం విగ్రహాలను ఏడాది కాలంగా ముసుగులు వేసి ఉంచారు. గత వారం మున్సిపల్ పాలక మండలి తీర్మానం చేసి శనివారం ప్రారంభించడానికి నిర్ణయించింది. ఈ మేరకు అన్ని కుల, ప్రజా, రాజకీయ నాయకులకు ఆహ్వానం పంపించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభానికి మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ వచ్చి కార్యకర్తలు, జనాలు రాలేదని చెప్పి మున్సిపల్ కమిషనర్‌తో ఆవిష్కరణ వాయిదా వేయమని చెప్పి వెళ్లిపోయారు. దీంతో ప్రజా, కుల, సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఇదే రోజు ఆవిష్కరించాలని పట్టుబట్టారు. దీంతో మూడు గంటల నిరీక్షణ అనంతరం ఎమ్మెల్యే మురళీ నాయక్ వచ్చి విగ్రహాలను ఆవిష్కరించారు.

ప్రజాసంఘాల డిమాండ్‌తోనే విగ్రహాల ఆవిష్కరణ

ప్రజా సంఘాల డిమాండ్ మేరకే కుమ్రంభీం, వివేకానందా విగ్రహాలను శనివారం ఆవిష్కరించారని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరు నెలల నుంచి ఎమ్మెల్యే మురళీ నాయక్ అలసత్వం వహించి, రాజకీయ లబ్ధి కోసం విగ్రహాలను ఆవిష్కరించలేదని ఆరోపించారు. శనివారం కూడా వాయిదా వేయడానికి ప్రయత్నించగా ప్రజా, కుల సంఘాలు డిమాండ్ చేయడంతో గత్యంతరం లేక విగ్రహాలను ఆవిష్కరించారని తెలిపారు.

మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

మరిపెడ, జనవరి 4 : నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ సీఐ రాజ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని దుకాణాలను ఎస్సై సతీశ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చైనా మాంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. దీన్ని నైలన్, సింథటిక్ దారాలతో తయారు చేస్తారని తెలిపారు. ఈ మాంజాను అమ్మినా, రవాణా చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

డంప్‌లను సీజ్ చేస్తున్న తహసీల్దార్ సైదులు

ఇసుక డంప్‌లు సీజ్

మరిపెడ, జనవరి 4 : మండలంలోని అజ్మీరా తండా, ఆనకట్ట తండాలో నిల్వ చేసిన 115 ట్రక్కుల ఇసుకను ఎస్సై సతీశ్‌తో కలిసి మరిపెడ తహసీల్దార్ సైదులు శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అవసరాలకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతోనే ఇసుక తీసుకెళ్లాలన్నారు. అక్రమంగా ఇసుక నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దౌర్జన్యం కేసులో ఒకరి అరెస్టు

కేసముద్రం, జనవరి 4 : మండల కేంద్రంలోని దుకాణాల్లో దౌర్జన్యం చేసిన కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై మురళీధర్‌రావు సోమవారం తెలిపారు. గిర్నితండాకు చెందిన ఆంగోత్ హరీశ్ మండల కేంద్రంలోని పలు దుకాణ యాజమానులను తరుచూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టి, హరీశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై వివరించారు.

రోడ్డు భద్రతపై అవగాహన

మరిపెడ, జనవరి 4 : రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అదనపు ఎస్సై సంతోష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాదారుడు, డ్రైవర్ లైసెన్స్, ఇతర కాగితాలు కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ అధిగమించితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రశంసా పత్రం ఇస్తున్న హెచ్ఎం రహెమాన్

పోటీతత్వం అలవర్చుకోవాలి

చిన్నగూడూరు, జనవరి 4 : విద్యార్థులు చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని హెచ్ఎం రహెమాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ ఇంగ్లిష్ ఒలింపియాడ్ మండల స్థాయి పోటీల్లో జీ కీర్తన ప్రథమ స్థానంలో నిలువగా, జయ్యారం పాఠశాల విద్యార్థి చరణ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శనివారం హెచ్ఎం ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఉపాధ్యాయులు సుగుణాకర్, నాగేశ్వర్‌రావు, రఘుపతి, వెంకట్రామ్ నర్సయ్య, పీడీ నాగేశ్వర్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందస్తున్న పెద్దనాగారం గ్రామస్తులు

పెద్దనాగారాన్ని మండలం చేయాలి

నర్సింహులపేట, జనవరి 4 : పెద్దనాగారాన్ని మండలం చేయాలని కోరుతూ శనివారం రెవెన్యూ కలెక్టర్ వీరబ్రాహ్మచారికి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు మరిపెడ, నర్సింహులపేట మండల కేంద్రాలు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. దీంతో పెద్దనాగారాన్ని మండలం చేయాలని మరిపెడలోని 7, నర్సింహులపేటలోని 8 గ్రామాలు తీర్మానం చేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, వెంకట్‌రెడ్డి వెంకన్న, సీతారాం నాయక్, రఫీ పాల్గొన్నారు.

హమాలీ రేట్ల జీవోను విడుదల చేయాలి

తొర్రూరులో హమాలీలకు మద్దతును ప్రకటిస్తున్న మహేందర్

తొర్రూరు/మరిపెడ/కేసముద్రం, జనవరి 4 : పెరిగిన సివిల్ సప్లయ్ హమాలీ రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలి సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సివిల్ సప్లయ్ కార్మికులు చేస్తున్న నివధిక సమ్మెకు శనివారం ఆయన మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఒప్పందం ప్రకారం కొత్త రేట్లు అమలు చేయాలన్నారు. అలాగే, కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి, బోనస్ పెంచాలని, పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్లె సైదులు, ప్రభాకరు, భిక్షం, లింగయ్య, కుమారు, వెంకన్న, జానీ పాల్గొన్నారు. అలాగే, మరిపెడలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట చేపట్టిన సమ్మె 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షుడు వెల్లుట్ల నారాయణ మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఉపాధ్యక్షుడు పీ వెంకన్న, కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఉపాధ్యక్షుడు ఎం వెంకన్న, కోశాధికారి అంజి, సభ్యులు కార్తీక్, వెంకటేశ్, వెంకన్న, భద్రు, హనుమంతు, వీరన్న, రమేశ్, మధు, ఎల్ వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు. కేసముద్రంలో రేట్లు పెంచాలని కోరుతూ హమాలీ కార్మికులు ఏఐటీయూసీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మడత నారాయణ, దాసరి సాయిలు, లక్ష్మీనర్సయ్య, రాజు, యాకయ్య, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మరిపెడ, జనవరి 4 : గిరిపురం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో అదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అజయ్ శనివారం తెలిపారు. డీఈ మధుసూదన్ ఆదేశాల మేరకు గిరిపురం సబ్ స్టేషన్ మరమ్మతుతో పాటు విద్యుత్ సరఫరా లైన్లను సరిచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల పాటు సరఫరా ఉండదని, వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

నూతన చట్టాలపై శిక్షణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : నూతన చట్టాలపై ప్రత్యేకంగా ఎన్నుకున్న పారాలీగల్, వలంటీర్లు, జిల్లా కోర్టు ప్యానల్ అడ్వకేట్లు, బాలరక్షాభవన్ బాలల సంక్షేమ కమిటీ మెంబర్స్‌కు జిల్లా కోర్టులో శనివారం చిల్డ్రన్ హోమ్ నిర్వాహకుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లల మనస్తత్వం, వారి ఎదుగుదలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, క్రిమినల్ కేసులు, జువైనల్ హోమ్స్‌లో చేరడం, చదువు కొనసాగింపు, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేశ్, జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, రిసోర్స్ పర్సన్ మల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని ఫాతిమా హైస్కూల్‌లో నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు షీ టీం ఎస్సై సునంద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ, షీటీం సిబ్బంది రోహిణి, రమేశ్ పాల్గొన్నారు.

నూతన కవితలకు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని శుభోదయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో భోగి మంటలు కవితా సంకలనం కోసం కొత్త కవితలు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మరింత సమాచారం కోసం 90002 45448 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

సదస్సులో మాట్లాడుతున్న సివిల్ కోర్టు జడ్జి సరిత

దేశ పురోగాభివృద్ధికి తోడ్పడాలి

నర్సింహులపేట, జనవరి 4 : విద్యార్థులు మంచిగా చదువుకుని దేశా పురోగాభివృద్ధికి తోడ్పడాలని తొర్రూరు సివిల్ కొర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకుని భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శేఖర్, ఎస్సై సురేశ్, న్యాయవాది గౌస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 4 : ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్ కోరారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మానుకోట పట్టణంలో 107 సర్వే నెంబర్‌లో ఒక ఎకరం 34 గుంటల ప్రభుత్వ భూమిని ఓ బడా వ్యాపారి ఆక్రమించాడని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి దీనిపై పూర్తి విచారణ చేసి వెంటనే భూమి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా సలహాదారుడు బానోత్ విష్ణు, నియోజకవర్గ ఇన్‌చార్జి మంగీలాల్, శివవర్మ, రాందాసు, సోమాజి, శ్రీను, వెంకటేశ్, రవి నాయక్, రమేశ్, సుధాకర్, వీరన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేత

కురవి, జనవరి 4 : మండలంలోని బలపాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన వైద్యుడు డాక్టర్ దేవులపల్లి కేశవరావు శనివారం హెచ్ఎం తేలుకుంట్ల సునీతతో కలిసి టీ షర్ట్స్ అందజేశారు. పూర్వ విద్యార్థుల సహకారంతో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ మేరకు ఎల్ఈడీ టీవీని కూడా అందజేశారు. ఉపాధ్యాయులు టీ మమత, వీ జ్యోతి, రామారావు పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్ల దొంగలు అరెస్టు

ఐదు మోటర్లు స్వాధీనం.. ముగ్గురిపై కేసు

దొంగల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రవి కుమార్, ఎస్సై రియాజ్ పాషా

గార్ల, జనవరి 4 : విద్యుత్ మోటర్లు చోరీ చేస్తున్న దొంగలను గార్ల పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో గార్ల, బయ్యారం సీఐ భూక్యా రవి కుమార్ శనివారం వివరాలు వెల్లడించారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన ఈసం రాంబాబు, చీమల వెంకటేశ్వర్లు, ఈసం చుక్కయ్య వ్యవసాయ బావులు, ఇళ్ల వద్ద ఉన్న విద్యుత్ మోటర్లను రాత్రి సమయంలో చోరీ చేస్తున్నారు. శేరిపురం, మర్రిగూడెం గ్రామాల్లో శనివారం ఉదయం 6 గంటలకు గార్ల ఎస్సై రియాజ్ పాషా పెట్రోలింగ్ చేస్తుండగా వారు కొండలమ్మ ఆలయం వద్ద చోరీ చేసిన విద్యుత్ మోటరును బైక్‌పై తరలించేందుకు ప్రయత్నిస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. విచారణలో విద్యుత్ మోటర్లు చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు విద్యుత్ మోటర్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ప్రధాన నిందితుడు ఈసం రాంబాబు గతంలో కూడా దొంగతనం కేసులో 18 రోజులు జైలుకు వెళ్లి బెయిల్ మీద బయటకి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రియాజ్ పాషా, ఏఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

ఒకే కుటుంబానికి మోటర్ల అప్పగింత

కాగా, దొంగలు నుంచి స్వాధీనం చేసుకున్న ఐదు విద్యుత్ మోటర్లను పోలీసులు మర్రిగూడెంకు చెందిన అన్నదమ్ములు గుగులోత్ చంద్‌మాల్, గుగులోత్ కిషన్‌కు అప్పగించడం మండలంలోని చర్చనీయాంశంగా మారింది. గార్ల మండలంలో సుమారు 29 విద్యుత్ మోటర్లు చోరీ జరుగగా, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు అతడి ప్రధాన అనుచరులకు ఈ ఐదు మోటర్లను పోలీసులు అప్పగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకులకు పోలీసులు అనుచరులుగా మారి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఒకే కుటుంబానికి ఐదు మోటర్లు అప్పగించడంపై ఆదివారం నిరసన తెలిపేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమయ్యాయి.

బాధితులకు మాజీ మంత్రి పరామర్శ

తొర్రూరులో బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, జనవరి 4 : బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. చిన్నవంగర గ్రామ మాజీ ఎంపీటీసీ బోదిపెల్లి రేణుకా అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా బాధితులను ఎర్రబెల్లి పరామర్శించారు. అలాగే, కానవాయిగూడెం గ్రామానికి చెందిన ఇడబోయిన సోమక్క అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుండగా ఆమెను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి, వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి రెడ్యా పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

చిన్నగూడూరు, జనవరి 4 : మండల కేంద్రానికి చెందిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిల్లి శ్రీరాములు తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శనివారం నర్సయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఆయూబ్‌పాషా, దారాసింగ్, యాదగిరి, ఉప్పలయ్య, స్థానికులు నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు.

'ఆదివాసీ చట్టాల అమలుకు పోరాడాలి'

గూడూరు, జనవరి 4 : రాజ్యాంగ బద్ధంగా ఆదివ